

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ

- సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్ - జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఈ సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నందు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ మీకోసం.ఏపి.జిఓవి.ఇన్ ద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్ ను సంప్రదించవచ్చును. కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా, మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, సెప్టెంబరు 28, ప్రభాతవార్త** : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 11560 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 72.493 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 0, ఎన్ఎఫ్‌సికి 150, పెన్నా డెల్టాకు 0, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.828 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## దక్షిణ కొరియాలో పర్యటిస్తున్న మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు



**నెల్లూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త - వైద్యం** అమరావతితో పాటు సుస్థిర నగరాల నిర్మాణం అధ్యయనం పెట్టుబడుల సాధన కోసం ఏపీ ఏడీబీ ఆధ్వర్యంలో దక్షిణ కొరియా వెళ్లిన మంత్రి నారాయణ. నామీ ద్వీపం సీఈఓ మిస్ క్యోంగ్ వూతో భేటీ అయిన మంత్రి. దక్షిణ కొరియాలో సహజ సిద్ధమైన, సాంస్కృతిక సాంప్రదాయక పర్యాటక ప్రదేశంగా ఉన్న నామీ ఐలాండ్. సియోల్‌లో ఉన్న అతి పెద్ద పర్యాటక ప్రాంతం నామీ ఐలాండ్. అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్లతో ఏడాది పొడవునా సంగీత ఉత్స వాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తున్న నామీ ఐల్యాండ్. నామీ ద్వీపం అభివృద్ధి, పర్యాటకులను ఆకట్టుకునేందుకు తీసుకున్న చర్యలపై సీఈఓతో చర్చించిన మంత్రి నారాయణ. 4,60,000 చ.మీ విస్తీర్ణంలో అందమైన చెట్లు, పూల మొక్కలతో పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్న నామీ ద్వీపం. అమరావతిని బ్లూ-గ్రీన్ సిట గారూపుదిద్దుడంలో నామీఐలాండ్‌లో అనుసరించినవిధా నాన్ని పరిగణలోకి తీసుకోవాలని నిరంతరం.

# చివరి వినియోగదారుని వరకు జిఎస్టీ ఫలాలు అందాలి

- వ్యాపారులందరూ తప్పకుండా జిఎస్టీ 2.0ను అమలు చేయాలి
- ఎవరైనా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు
- వినియోగదారుల ఫిర్యాదుల కోసం 1915 టోల్‌ఫ్రీ నెంబరు ఏర్పాటు
- 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్




**నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** ప్రజలకు మేలు చేయాలనే గొప్ప లక్ష్యంతో ప్రభుత్వాలు తీసుకొచ్చిన జిఎస్టీ 2.0 ఫలాలు చివరి వినియోగదారుని వరకు అందించడం మనందరి సామాజిక బాధ్యత అని 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ అన్నారు. ఆదివారం ఉదయం నెల్లూరు నగరంలోని ట్రంకురోడ్డులో గల లలిత కన్వెన్షన్ సెంటర్‌లో నెల్లూరు చార్టెడ్ అకౌంట్స్, ట్యాక్స్ బార్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో జిఎస్టీ 2.0 సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో లంకా దినకర్ మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వాలు అమలుచేస్తున్న జిఎస్టీ సంస్కరణలను వారికి సంపూర్ణంగా అందించడం సామాజిక, నైతిక బాధ్యతగా ఆయన చెప్పారు. వ్యాపారులు, ఆడిటర్లు, అధికారులు, ట్రేడ్ యూనియన్లు అందరూ సమన్వయంతో జిఎస్టీ ఫలాలు ప్రజలకు చేరువ చేయాలని పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ సాధనే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 56వ జిఎస్టీ కౌన్సిల్ సమావేశంలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టి ప్రజలకు ఆర్థిక వెసులుబాటు కల్పించినట్లు చెప్పారు. నాలుగు రకాలుగా ఉన్న పన్ను విధానాన్ని కేవలం రెండు రకాలకే పరిమితం చేశారని, దీంతో 90 శాతం మంది ప్రజలకు కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. అన్ని వస్తువుల ధరలు అందుబాటు ధరల్లోకి వచ్చినట్లు చెప్పారు. ఈ ఆర్థిక వెసులుబాటును ప్రతిఒక్కరికి అందించాలన్నదే ప్రభుత్వాల లక్ష్యమన్న లంకా దినకర్, వ్యాపారులు జిఎస్టీ సంస్కరణల అమలులో నిబంధనలు ఉల్లంఘిస్తే యాంటి ప్రాఫిటింగ్ చట్టం ప్రకారం కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. వస్తుసేవలకు సంబంధించి క్రయవిక్రయాలపై వినియోగదారుల ఫిర్యాదుల కోసం 1915 టోల్‌ఫ్రీ నెంబరును ఏర్పాటుచేసినట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్‌పై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. జిఎస్టీ 2.0 వలన రాష్ట్ర ప్రభుత్వానికి 8వేల కోట్ల వరకు ఆదాయం తగ్గుతున్నా కూడా ప్రజలకు మేలు చేకూర్చేందుకు ఆ నష్టాన్ని భరిస్తూ జిఎస్టీని అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు ముందు కొచ్చారన్నారు. శాసనసభలో కూడా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన మొదటి సీఎం ని కొనియాడారు. 2047 స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికే సూపర్‌సిక్స్ హామీలను విజయవంతంగా అమలు చేశారని, ఇదే స్ఫూర్తితో జిఎస్టీ ఫలాలు ప్రజలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు లంకా దినకర్ చెప్పారు. సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్స్ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వ్యాపారులు, చార్టెడ్ అకౌంటెంట్లతో జిఎస్టీపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, జిఎస్‌టి జాయింట్ కమిషనర్ వై కిరణ్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ ఎం సత్యప్రకాష్, నెల్లూరు చార్టెడ్ అకౌంట్స్ అసోసియేషన్ ఛైర్‌పర్సన్ యస్ హిమహాసిని, ట్యాక్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వివింవి సుబ్బారావు, కందుకూరు సత్యనారాయణ, పలువురు వ్యాపారులు, చార్టెడ్ అకౌంటెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి మోహిని అవతార ఉత్సవంలో వేమిరెడ్డి దంపతులు



**కోవూరు, సెప్టెంబరు 28 ప్రభాతవార్త** : తిరుమల క్షేత్రంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు అయిన ఆదివారం ఉదయం స్వామివారు మళయప్ప స్వామి మోహిని అవతారంలో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. స్వామివారి సేవలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే టీటీడీ బోర్డు సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. మళయప్ప స్వామి అద్భుతమైన మోహిని అవతారంలో సర్వాలంకార భూషితుడై భక్తులను కటాక్షించారు. స్వామివారి పక్కన మరో తిరుచ్చిపై శ్రీకృష్ణుడు కూడా అలంకృతుడై భక్తులకు అభయమిచ్చారు. స్వామివారి వాహన సేవను వీక్షించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

# పొదలకూరులో మహాత్మ గాంధి విగ్రహ ఆవిష్కరణ

### సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి



**పొదలకూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** పొదలకూరు పట్టణంలో జాతి పితా మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆదివారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆవిష్కరించారు. తొలుత పొదలకూరు పట్టణానికి చేరుకున్న సోమిరెడ్డిని ఆర్య వైశ్యులు పూలమాల వేసి స్వాగతం పలికారు. పాత బస్టాండ్ వద్ద ఉండే పొట్టి శ్రీరాముల విగ్రహాన్ని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆర్య వైశ్యులు పట్టణవాసులతో కలిసి సర్కిల్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకుని అక్కడ ఉండే వినాయకుడు గుడిలో పూజలు చేసి అనంతరం ఆర్‌అండ్‌బి అతిధి గృహం వద్ద ఆర్య వైశ్యులు ఏర్పాటు చేసిన మహాత్మాగాంధి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం అతిధి గృహంలో ఆర్యవైశ్యులు ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు.

**ఆర్య వైశ్యులు మంచోళ్లు.. సోమిరెడ్డి**

జాతీయ పిత మహాత్మా గాంధి విగ్రహాన్ని ఆవిష్కరించిన సోమిరెడ్డి ఇటువంటి అవకాశాన్ని అదృష్టంగా భావిస్తున్నానని ప్రపంచం ఉన్నంత వరకు గాంధీజీని ఎవరూ మరచిపోరని అంటూ అలాగే ఆర్య వైశ్యులు ఎంతో మంచోళ్లని సేవా, సద్గుణాలు కలిగి ఉండాలని అటువంటు ఆర్యవైశ్యులకు విగ్రహ ఆవిష్కరణకు తనవద్దకు వస్తే తక్షణమే వారికి స్థలం విషయంలో డిపార్టుమెంట్‌లో అనుమతులు ఉన్నతాధికారులతో మాట్లాడి ఏర్పాటు చేసానన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదలకూరు వైద్యశాలలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని పొదలకూరు కలువాయి చేజర్ల రాపూరు మండలాలకు చెందిన వారు డయాలసిస్ చేయించుకునేందుకు నెల్లూరుకు వెళ్ళవలసిన అవసరం లేదన్నారు. పొదలకూరు పీహెచ్సీ ని సి హెచ్ సి చేశామని అన్నారు గత ప్రభుత్వంలో దక్షిణ కాలువ ను ఆపేశారని అన్నారు పొదలకూరు లో స్మశానానికి సిమెంట్ రోడ్డు మంజూరు చేస్తామన్నారు సి ఎస్ ఆర్ కంపెనీని అడిగి పొదలకూరు హాస్పిటల్కు జనరేటర్ ఏసి బెడ్స్ వాషింగ్ మిషన్ వంటివి ఏర్పాటు చేశామని తెలిపారు పొదలకూరు నిమ్మకాయల మార్కెట్లో 24 దుకాణాలు ఏర్పాటు చేశామని మార్కెట్‌కు కాంపౌండ్ వాల్ కట్టించామని సిమెంట్ రోడ్లు వేయించామని తెలిపారు. రాజకీయాల్లో పనిచేసేవారు పనిచేయని వారు ఉంటారని కానీ ప్రతి ఒక్కరికి మానవత్వం ఉండాలని అన్నారు సర్వేపల్లి నియోజకవర్గంలో 2600 మంది గిరిజనులకు ఆధార్ కార్డులు ఇప్పించామని అన్నారు అనంతరం సోమిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ పొదలకూరులో గాంధీ విగ్రహం ఏర్పాటుచేసిన ఆర్యవైశ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జిఎస్టి తగ్గడం వల్ల ప్రజలుకు భారం తగ్గిందని అన్ని దుకాణాల్లో వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు తగ్గిస్తున్నారో లేదో తెలుసుకోవాలన్నారు. అక్టోబర్ 4 నుంచి ఆటో డ్రైవర్లకు 15 వేల రూపాయలు అందిస్తామని ఈ లోగా వారి లైసెన్సులు వంటి వాటితో అప్లై చేసుకోవాలన్నారు. ఆక్వా రైతులు కూడా అక్టోబర్ 16 లోపల అప్లై చేసుకోవాలన్నారు సర్వేపల్లి నియోజకవర్గంలో వేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్లో 32 వేల 142 కోట్ల రూపాయలు పెన్షన్ల రూపంలో అందిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్కు పరిశ్రమలు వస్తున్నాయన్నారు. పిఎసిఎస్ చైర్మన్ తలచీరు మస్తాన్ బాబు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు మంచి గాంధీ విగ్రహాన్ని సెలెక్ట్ చేసుకున్నారని భావితరాలకు గాంధీ చరిత్ర చెరిగిపోనిదని అన్నారు. ఆర్యవైశ్య నాయకులు గుర్రం మీరా మధు మాట్లాడుతూ మహాత్మా గాంధీ క్విట్ ఇండియా ఉద్యమం సత్యాగ్రహం లాంటివి చేసి భారతదేశానికి స్వాతంత్రం తేవడం వల్ల మనం స్వేచ్ఛగా బ్రతుకుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బుద్దులూరు మల్లికార్జున నాయుడు టిడిపి నాయకులు కలిచేటి ప్రభాకర్ రెడ్డి భాస్కర్ రెడ్డి బోగోలు భాస్కర్ రెడ్డి కృష్ణ జమీర్ వంపులూరు అరుణమ్మ పిన్నెల్లి ప్రభాకర్ వైశ్య సంఘ నాయకులు చెంచయ్య సర్వేపల్లి నియోజకవర్గం లోని వైశ్య నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్లను కలిసిన దుగ్గిశెట్టి



**నెల్లూరు , సెప్టెంబరు 28 ప్రభాతవార్త విద్య** జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ , రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్‌ను జనసేన నెల్లూరు నగర అధ్య క్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మర్యాదపూ ర్వకంగా కలిశారు. తెనాలిలోని జనసేన కార్యాల యంలో ఆదివారం బేటీ అయ్యారు . జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి నలిశెట్టి శ్రీధర్‌లు .. మంత్రి నాదెండ్ల మనోహర్‌కు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లాలో జనసేన పార్టీని ముందుకు తీసుకెళ్లాలని వారు సూచించారు. అనంతరం పలు రాజకీయ అంశాలపై వారు చర్చించారు.

## గృహ నిర్మాణం కార్యాలయం ఎక్కడ?

### పట్టించుకోని అధికారులు




**విడవలూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** : ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థ ద్వారా ఏడేళ్ల క్రితం అసిస్టెంట్ ఇంజనీర్ కార్యాలయం విడవలూరు కార్యాలయం ఆవరణంలో నిర్మించడం జరిగింది. అప్పటినుండి కొద్దిరోజులు మాత్రమే వినియోగంలో ఉంది. అప్పటినుండి మండల హౌసింగ్ ఏఈలు, డి ఈ లు వస్తుంటారు వెళుతుంటారే తప్ప గృహ నిర్మాణ భవనం గురించి మాత్రం పట్టించుకునే వారే లేరని ఆరోపణలున్నాయి. నూతనంగా వస్తున్న ఏఈలు ఏమాత్రం స్పందించకపోవడం పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే ఏఈలు విధి నిర్వహణ చేస్తున్నామని ఎంపీడీవో కార్యాలయంలో కాలయాప్తం చేస్తూ వెళుతుంటారు. హౌసింగ్ భవనం గురించి మాత్రం ఎవరు పట్టించుకోకపోవడంతో పిచ్చి మొక్కలు పెరిగి విషపురుగులకు నిలయంగా మారింది. మండల అధికారులు కూడా ఏమాత్రం చొరవ చూపిన దాఖలాలు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## ఊయలలో వాసవి కన్యకా పరమేశ్వరి

20 లక్షల వెండి పట్టిలతో అమ్మవారిఅలంకారం





**కోవూరు సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** : కోవూరు లోని రైల్వే రోడ్లో వెలసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆదివారం అమ్మవారికి ఉభయకర్తలు 20 లక్షల విలువ చేసే వెండి పట్టిలతో ప్రత్యేకంగా అలంకరించారు.. ఆలయ ప్రధాన అర్చకులు నందకిషోర్ స్వామి ప్రత్యేక పూజలను నిర్వహించారు అదేవిధంగా అమ్మవారిని ఊయలలో పెట్టి ప్రత్యేకంగా అలంకరించారు ఇవి భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.. ఉదయకర్తలుగా చీమకుర్తి సతీష్ కుమార్ విద్యా దీప్తి దంపతులు కుటుంబ సభ్యులు వ్యవహరించారు

## జొన్నవాడ దేవస్థానం బ్రహ్మోత్సవాల ఉత్సవ కమిటీలో ఉన్నాను

### ప్రస్తుత ట్రస్టు బోర్డులోఎందుకు తొలగించారో అర్ధం కావడం లేదు



**బుచ్చి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** జొన్నవాడ శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి బ్రహ్మోత్సవాల సమయంలో ఉత్స వ కమీటిలో కూడ వున్న నన్ను ఎందుకు ప్రస్తుతం ట్రస్టుబోర్డులో నుండి తొలిగించారు అర్ధం కావడం లేదని ఇమ్మడి శెట్టి సౌజన్య లక్ష్మీ ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల వాసవీ నగర్‌లో శ్రీవాసవీ కన్యకాపర మేశ్వరీ దేవస్థానంకి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వచ్చినప్పుడు ఆమె మాట్లాడుతు జొన్నవాడ దేవస్థానంలో ఆర్యవైశ్యులను ఎంతమందిని మెంబర్లుగా వేశారని కూడా అడిగారు. నేను ఒక్కదానినే మేడమ్ అని కూడా చెప్పాను.బాగా చేయండి అంటు ఆమె సూచించారు.కాని ప్రస్తుతం వేసిన ట్రస్టు బోర్డులోనాపేరు ఎందుకు ఎత్తివేశారో అర్ధం కావడం లేదని ఆమె బాధపడింది. కేవలం నన్ను మాత్రమే తొలగించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించింది. ఉత్స వ కమీటిలో వేసి బ్రహ్మోత్స వ కమీటిలో నుండి తొలగించడం ఆశ్చర్యంగా ఉందని ఆవేదన వ్యక్తం చేసింది. ఏదిఏమైనా ఆర్యవైశ్యులు అంటే నాయకులకు చులకనగా పలువురు ఆర్యవైశ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆర్యవైశ్యులు లేని మొదటి ట్రస్టుబోర్డు జొన్నవాడలో వేయడం ఇదే ప్రదమం అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇమ్మడి శెట్టి సౌజన్య లక్ష్మిని ట్రస్టుబోర్డులో తొలగించడం పట్లు సర్వత్రా ఆసక్తికంగా చర్చించుకుంటున్నారు.

## దక్షిణ కొరియాలో కొనసాగుతున్న మంత్రులు నారాయణ, బీసీ జనార్ధన్‌రెడ్డి పర్యటన



**నెల్లూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** దక్షిణ కొరియా పర్యటనలో 'చియాంగ్ గేచెఒన్' వాగును మంత్రులు నారాయణ, బీసీ జనార్ధన్‌రెడ్డి పర్యటిం చారు. ఏపీ ఈడీబీ (ఎకానామిక్ డెవలప్‌మెంట్ బోర్డు) ఆధ్వర్యంలో దక్షిణ కొరియా పర్యటనలో ఆ దేశ రాజధాని సీయోల్‌లో పర్యటిస్తున్న మంత్రులు. 90వ దశకంలో పూర్తిగా మురుగునీటితో తీవ్ర కాలుష్య కారకంగా ఉండి ఏఎ తర్వాత అత్యంత పరిశుభ్రంగా మారిన చియాంగ్ గేచెఒన్ వాగును పరిశీలించిన మంత్రులు. అమరావతితో పాటు పట్టణాభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై అధ్యయనం చేయనున్న మంత్రులు, ఇతర ఉన్నతాధికారులు, అధికారులు. 2003- 2005 మధ్య కాలంలో సీయోల్ నగరంలో మెరుగైన వాతావరణం కల్పించడం కోసం చియాంగ్ గేచెఒన్ పునరుద్దరణ ప్రాజెక్టు చేపట్టిన స్థానిక ప్రభుత్వం. సీయోల్ నగర వాతావరణాన్ని మెరుగుపరచడం కోసం చేసిన ప్రయత్నం ఫలించి నేడు అత్యంత ఆహ్లాదకరంగా మారిన చియాంగ్ గేచెఒన్ వాగు పరిసర ప్రాంతాలు. ముఖ్యంగా గతంలో అత్యంత మురికిగా కాలుష్య కారకంగా ఉండే చియాంగ్ గేచెఒన్ వాగులోని నీరు.. నేడు పునరుద్దరణ తర్వాత ఎంతో స్వచ్ఛంగా మారడం, గాలి నాణ్యత పెరగడం, శబ్ద కాలుష్యం తగ్గడం, తద్వారా జీవవైవిద్యం మెరుగుపడడం ఈ వాగు పునరుద్దరణలో ప్రత్యేకత. రాష్ట్రంలో కాలుష్య కారకంగా మారిన నదులు, కాలువలు, వాగులు వంటి వాటిని పునరుద్దరించే కోణంలో ఈ వాగును పరిశీలించిన మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు కృష్ణబాబు, కన్నబాబు తదితరులు.

## మంత్రి నాదెండ్లను కలిసిన దుగ్గిశెట్టి

**నెల్లూరు , సెప్టెంబరు 28 ప్రభాతవార్త విద్య :** జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ , రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్‌ను జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. తెనాలిలోని జనసేన కార్యాలయంలో ఆదివారం బేటీ అయ్యారు . జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి నలిశెట్టి శ్రీధర్‌లు .. మంత్రి నాదెండ్ల మనోహర్‌కు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో జనసేన పార్టీని ముందుకు తీసుకెళ్లాలని వారు సూచించారు. అనంతరం పలు రాజకీయ అంశాలపై వారు చర్చించారు.

## ఘనంగా గుర్రం జాషువా 130వ జయంతి




**బుచ్చి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** సామాజిక సమరసత వేదిక బుచ్చిరెడ్డిపాళెం వారి ఆధ్వర్యంలో గుర్రం జాషువా 130 వ జయంతి కార్యక్రమం శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి వేదిక అధ్యక్షులు నరసింహమూర్తి అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి సుధీర్ కన్వీనర్ ఇనుగూరు సుబ్బారావు.నేలనూతల శ్రీదర్ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చెన్నయ్య ,సోమయ్య, గుంజి నాగభూషణం, మహిళ ప్రముఖులు నాగేశ్వరీ కామాక్షమ్మ,కోనమ్మ, తదితరులు ముందుగా జాషువా చిత్రపటానికి మాలాలంకరణ చేశారు. విద్యార్థులు సామూహికంగా జాషువా పద్యాలను ఆలపించారు. వారందరికి విద్యార్థి తెలుసుకో అనే పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా నేలనూతల శ్రీదర్ మాట్లాడుతు సమాజంలో సమరసతాను సాధించడానికి సామాజిక సామాజిక సమరసత వేదిక ప్రయత్నం చేస్తున్నదని,మన సమాజంలోని లోటు పాట్లును మనమే సరిదిద్దుకోవాలని ఆ ప్రయత్నం చేస్తున్నది. మన సమాజంలోని లోటు పాట్లును మనమే సరిదిద్దుకోవాలని ఆ ప్రయత్నం వేదిక చేస్తున్నది. జాషువాకి ఎక్కడైతే అవమానం జరిగిందో అక్కడే జన్మానం జరిగే విధంగా తమ కవిత్వంతో తన రచనలతో సమాజాన్ని కదిలించే ప్రయత్నం చేశారని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

## నేడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెగా వైద్య శిబిరం

**పొదలకూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** పొదలకూరు పట్టణంలో ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఉదయం 10 గంటలకు మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైద్యాధికారి డా. యు.ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ స్వస్త్ నారీ శక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా నిర్వహించే ఈ శిబిరంలో మహిళలు, కిశోర బాలికలకు, స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామని వివరించారు. అందువల్ల పొదలకూరు మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి తెలిపారు.

## ప్రపంచ రేబిస్ వ్యాధి నివారణ దినోత్సవం

– ప్రతి ఒక్కరూ రేబిస్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి – పెంపుడు కుక్కలకు రేబిస్ నివారణ టీకాలు వేయించండి – కుక్క కాటుకు బలికాకుండా జాగ్రత్త వహించండి – పశుసంవర్ధకశాఖ డీడీ టి.సోమయ్య



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** పెంపుడు కుక్కల యజమానులు తప్పకుండా తమ కుక్కలకు రేబిస్ నియంత్రణకు టీకాలు వేయించాలని పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరక్టర్, పాలి క్లినిక్ వైద్యులు డాక్టర్ టి.సోమయ్య తెలిపారు. ప్రపంచ రేబిస్ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా నెల్లూరు రైల్వే ఫీడర్స్ రోడ్డులో ఉన్న పశుసంవర్ధకశాఖ కార్యాలయంలోని వెటర్నరీ పాలి క్లినిక్‌లో ఆశాఖ వైద్యులు, సిబ్బందితో కలిసి సోమయ్య పెంపుడు కుక్కలకు రేబిస్ నియంత్రణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేబిస్‌ను నియంత్రించేందుకు ప్రముఖ శాస్త్రవేత్త లూయీ పాశ్చర్ కృషి చేశారన్నారు. రేబిస్ నివారణకు టీకాను కనుగొన్న ఆ మహనీయులు సెప్టెంబర్ 28న పరమపదించారని, ఆ రోజును ప్రపంచ వ్యాప్తంగా రేబిస్ నివారణ దినోత్సవంగా జరుపుకుంటున్నామని చెప్పారు. ప్రతి ఏటా రేబిస్ వ్యాధి




సోకి మన దేశంలో 20 వేల మంది చనిపోతున్నట్లు గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. అలాగే ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా ఒక కోటి మంది కుక్క కాటుకు బలై మరణిస్తున్నారని వెల్లడించారు. రేబిస్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. అనంతరం పాలి క్లినిక్ వైద్యులు డాక్టర్ జే.చైతన్య కిషోర్ మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి 9 నిమిషాలకు ఒక రేబిస్ వ్యాధి సోకి ఒక మనిషి చనిపోతున్నట్లు తెలిపారు. తదుపరి డాక్టర్ ఎం.మాలకొండయ్య మాట్లాడుతూ పెంపుడు జంతువుల యజమానులు తప్పకుండా రేబిస్ వ్యాధి నివారణ టీకాలు వేయించాలని తెలియజేశారు. అనంతరం పెంపుడు కుక్కలకు భారీగా టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరక్టర్‌లు డాక్టర్ జి.కృష్ణమూర్తి, డాక్టర్ సీహెచ్ రామచంద్రరావు, డాక్టర్ జయప్రకాష్, వీఏఎస్ అధ్యక్షులు ఎల్ఎస్ఏ శ్రీనివాసులు, గౌరవ అతిధి నారాయణ, డెంటల్ కళాశాల హెచ్ఓడీ డాక్టర్ కన్నన్, సజ్జాద్ అహ్మద్, కే.స్రవంతి, పాలిటెక్నిక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా గుర్రం జాషువా జయంతి



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** నవయుగ కవి చక్రవర్తి, కవి కోకిల, పద్మభూషణ్ గుర్రం జాషువా 130వ జయంతి వేడుకలను భారతీ జనతా పార్టీ ఘనంగా నిర్వహించింది. ఆదివారం నెల్లూరులోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు, కవులు, కళాకారులు గుర్రం జాషువా చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు శిపారెడ్డి వంశీధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్రం జాషువా ఆధునిక తెలుగు కవులలో అత్యంత ముఖ్యులని వెల్లడించారు. సమకాలీన చరిత్రలో ఆయన నూతన ఒరవడిని సృష్టించారని తెలిపారు. మూఢాచారాలపై సమరం సాగించి, తమ కవిత్వం ద్వారా సమాజాన్ని చైతన్యం చేసిన గుర్రం జాషువా అవమానాలను ఎదుర్కొన్న చోటే సత్కారాలను కూడా పొందిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అనంతరం కేంద్ర సాహితీ అకాడమీ అవార్డు గ్రహీత గంగిశెట్టి శివకుమార్, జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి పాతూరి అన్నపూర్ణ, పెన్నా రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీధర్‌బాబు, రచయిత తేటమల్ల వెంకటప్పయ్య తదితరులు మాట్లాడుతూ గుర్రం జాషువా రచనలు, సామాజిక న్యాయం, తమ కవిత్వం ద్వారా సమాజంలో తెచ్చిన మార్పుపై చక్కగా ప్రస్తావించారు. సమానత్వం కోసం తమ రచనల ద్వారా ఆయన సాగించిన పోరాటం గొప్పదని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు.



## రెడ్‌క్రాస్‌లో ప్రపంచ రేబిస్ నివారణ దినోత్సవం



**నెల్లూరు అగ్రికల్చర్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నెల్లూరు శాఖ ఆధ్వర్యంలో రేబిస్ వ్యాధి నివారణ విశేషంగా కృషి చేస్తున్నామని ఏఆర్‌వి క్లినిక్ కన్వీనర్ బిరుదవోలు వెంకురెడ్డి తెలిపారు. రేబిస్ టీకాను కనుగొన్న ప్రముఖ శాస్త్రవేత్త లూయిస్ పాశ్చర్ మరణించిన రోజైన సెప్టెంబర్ 28న నెల్లూరు రెడ్ క్రాస్ చైర్మన్ వాకాటి విజయ్ కుమార్‌రెడ్డి ఆదేశానుసారం ఆఆయన వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఏడాదిలో సుమారు 60 వేల మందికి పైగా రేబిస్ వ్యాధితో మరణించడం బాధాకరమన్నారు. వారిలో 15 సంవత్సరాల లోపు పిల్లలే అధికంగా ఉంటున్నారని తెలిపారు. మన దేశంలో కుక్కకాటుతో ప్రతి సంవత్సరం 20వేలు మంది మరణిస్తున్నారని వెల్లడించారు. ప్రజలు, పెంపుడు జంతువుల యజమానులు రేబిస్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. నెల్లూరు రెడ్ క్రాస్ ద్వారా యాంటీ రేబిస్ వ్యాక్సిన్ సంవత్సరానికి 17వేల మందికి అతి తక్కువ ధరకే వేస్తున్నామని తెలిపారు. రాబిస్ వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కూడా కల్పిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్వి రాఘవేంద్రరరావు, పి.యల్లయ్య, బి.విజయ్ కుమార్‌రెడ్డి, తిమ్మరాజు, ఏఆర్‌వి స్టాఫ్ పాల్గొన్నారు.

## శ్రీరాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న విద్యుత్ పంపిణీ సంస్థ పూర్వపు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ రంగనాథం



**నెల్లూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త వైద్యం :** దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పూర్వపు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ కే.రంగనాథం ఆదివారం కుటుంబ సమేతంగా శ్రీరాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవీ నవరాత్రుల ఉత్సవంలో భాగంగా అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందని రాజరాజేశ్వరి అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ కే.రాఘవేంద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ శ్రీధర్, రిటైర్డ్ ఎస్ఈ టీవీఎస్ నాయుడు, రిటైర్డ్ ఏడీ రాఘవయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్, అసిస్టెంటన ఇంజనీర్ ముని శేఖర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న సోమిరెడ్డి



**తోటపల్లిగూడూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** తోటపల్లిగూడూరు మండలంలోని వరిగొండ గ్రామంలో కలిసి ఉన్న శ్రీ జ్వాలాముఖి అమ్మవారి దేవస్తానంలో విజయదశమి సందర్భంగా నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఆదివారం అమ్మవారు గాజుల అలంకారంలో కొలువు తీరారు. విజయదశమి సందర్భంగా నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌ఎడ్డి ఆదివారం సాయంత్రం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఏటా జ్వాలాముఖి అమ్మవారి దేవస్థానంలో విజయదశమి సందర్భంగా తొమ్మిది రోజులు జరిగే నవరాత్రుల ఉత్సవాలు చాలా గొప్పగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఆలయ అభివృద్ధికి 2014 నుంచి 2019 మధ్యలో ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేసి నుడా నిదులు సమకూర్చి ఆలయ ప్రాంగణంలో పార్కు ఇతర వసతులు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలోనే చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఈ ఆలయ ప్రాంగణంలో రాబోయే రోజుల్లో కళ్యాణ మండపం కూడా నిర్మించేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గోశాలను అలాగే ఆలయానికి విచ్చేసే భక్తులకు విశ్రాంతి గదులను కూడా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రారంభించారు. అలాగే నూతనంగా ఏర్పడిన పాలకమండలి చైర్‌పర్సన్, సభ్యులు సమన్వయంతో ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని పాలకమండలి చైర్‌పర్సన్, సభ్యులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు బొమ్మి సురేంద్ర, సన్నారెడ్డి సురేష్‌రెడ్డి, కోడూరు శ్రీనివాసులురెడ్డి, ఆలయ చైర్‌పర్సన్ కోడూరు రాజేశ్వరి రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ రామలింగ చాముండేశ్వరి దేవాలయంలో నవరాత్రి పూజలు



**పొదలకూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** శరన్నవరాత్రి పూజలలో భాగంగా ఏడవ రోజు అమ్మవారికి ఉదయాన్నే అభిషేకాలు అనంతరం సహస్రనామ, అష్టోత్తర పూజలు నిర్వహించారు. సాయంత్రం లలితా సహస్రనామం పూజలు, భజనలు అనంతరం తళీయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్త లుగా కొండా సుబ్బరామిరెడ్డి, కుటుంబ సభ్యులు వ్యవహరించారు.

## చింతాలమ్మ,అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**అనంతసాగరం,సెప్టెంబరు28,ప్రభాతవార్త:** అనంతసాగరం మండలంలోని లింగంగుంటలోని శ్రీచింతాలమ్మ అంకాలమ్మ అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రుల్లో భాగంగా ఆదివారం 7వ రోజు విశ్రాంత ఉపాధ్యాయులు పాపిశెట్టి నర్సింహులు , వారి సోదరులు ఉభకర్తలుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రసాదాలు, భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## సంతానలక్ష్మీ అమ్మవారు మహాచండి అలంకరణలో భక్తులకు దర్శనం



**ఉదయగిరి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి బీసీ కాలనీ సమీపంలో గల సంతాన లక్ష్మీ అమ్మవారు దసరా మహోత్సవాల వైభవంలో భాగంగా ఏడో రోజు శ్రీ మహాచండి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకుని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అర్చకులు ప్రసాద్ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు భక్తులకు పంచిపెట్టారు.

## గుర్రం జాషువా, భగత్ సింగ్‌లకు ఘన నివాళులు



**కోవూరు, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో ఆదివారం ప్రముఖ కవి గుర్రం జాషువా, స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్‌ల జయంతిలను పురస్కరించుకుని ఆ మహనీయుల చిత్రపటాలకు గ్రంథాలయ బాండాగారి జె. సురేంద్రరెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ పాఠకులు సత్యనారాయణ కవి గుర్రం జాషువా రచనల గురించి పూర్తిస్థాయిలో వివరించారు. అతేవిధంగా స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ పాత్ర గురించి ఈ సందర్భంగా చిన్నారులకు తెలియజేశారు.

## శ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో భారీ అన్నదాన కార్యక్రమం



**కావలి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** కావలి రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం నందు దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ అన్నదాన కార్యక్రమానికి దాతలుగా కావలి పట్టణంలోని వాణి బేకరీ అధినేత గరశ సునీల్, ముసునూరు కి చెందిన బొట్లగుంట వీర రాఘవులు వ్యవహరించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొనడం జరిగింది. అమ్మవారు శ్రీ కాత్యాయనీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు పాగొండ మోహన స్వామి సహకారంతో గోనుగుంట భవాని ప్రసాద్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు కనువిందు కలిగించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు శ్రీ కనకదుర్గదేవికి అభిషేకాలు, హోమాలు,అర్చనలు తదితర కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఆలయ బాధ్యులు పల్లపు మోహన్ మరియు కమిటీ సభ్యులు భక్తులకు అన్నిసౌకర్యాలు కల్పించడం జరిగింది. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

## భారతదేశానికి స్ఫూర్తి ప్రదాత భగత్ సింగ్



**కావలి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** భారత దేశానికి స్ఫూర్తి విప్లవ వీరుడు భగత్ సింగ్ అని న్యాయవాది,సామాజిక కార్యకర్త ఇర్ల రమణయ్య పేర్కొన్నారు. భగత్ సింగ్ జయంతి సంద ర్భంగా ఇర్ల రమణయ్య ఆధ్వర్యంలో ఆదివారం కావలి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ ప్రక్కన జవహర్ భారతి డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. స్వాతంత్ర సాధన కోసం ప్రాణాలు తృణప్రాయంగా అర్పించిన విప్లవ వీరుడు భగత్ సింగ్ అని తెలియజేశారు. ఆయనను నినదిస్తూ ఎదుటి వాళ్లు నన్ను చంపవచ్చు కానీ నా ఆలో చనలను చంపలేరు వాళ్లు నా శరీరాన్ని నాశనం చేయవచ్చు కానీ నా ఆత్మను విరగ్గొట్ట లేరు విప్లవం మాన వునికి జన్మహక్కు స్వేచ్ఛ అనేది ఎప్పటికీ నశించని జన్మ హక్కు అని నినదించిన మహోన్నతుడు భగత్ సింగ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయికిరణ్, ముస్తాఫ్, సూరజ్,మహీధర్, నదీప్, అశోక్ తది తరులు పాల్గొన్నారు.

## మారతారా.. లేదా



**కోవూరు, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో కేడీలుగా, అనుమానితులుగా రౌడీ షీటర్లుగా రికార్డుల కెక్కిన వారు ఇకనైనా తమ తీరు మార్చుకుని సమాజంలో కలిసిపోవాలని కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి తెలిపారు. కోవూరు పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు రౌడీ మేళా కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ తీరు మార్చుకుని మారితేనే మీ బతుకులు బాగుపడతాయన్నారు. మారకపోతే ఈ పరిస్థితి ఇంతే అని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## సుందరమైనది సుందర కాండ



**కోవూరు,సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** భారతంలో భగవద్గీతకు ఎంతటి విశిష్ట స్థానం ఉందో రామాయ ణంలో సుందర కాండకు అంతటి గొప్ప స్థానం ఉందని సత్యానంద ఆశ్రమ పండితులు డాక్టర్ బీమ కుర్తి వెంకటేశ్వరరావు తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సత్యానంద ఆశ్రమంలో దసరా ఉత్సవాల సందర్భంగా శ్రీమద్‌రామాయణ ప్రవచన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామ భక్తుడైన ఆంజనేయుని సంపూర్ణ వ్యక్తిత్వం సుందర కాండలో ప్రతి ఫలించిందన్నారు. జీవాత్మ అయిన సీతమ్మ జాడ తెలుసుకుని పరమాత్మమైన రామచంద్రునికి తెలియపరచి హనుమంతుడు పరమాత్మ హృదయంలో స్థానం సంపాదించారన్నారు. ఈ సుందర కాండలో శ్రీరాముని యొక్క విశేషాలు, సీతాదేవి సౌందర్యం, ఆంజనేయుని కార్యదీక్ష, పట్టుదల లంకా నగరం సౌందర్యం వర్ణింపబడ్డాయి. ఈ కారణంగానే దీనికి సుందర కాండ అనే పేరు వచ్చిందన్నారు. ముఖ్యంగా ఆంజనేయుని సమయస్ఫూర్తి, పరాక్రమం, దూరదృష్టి, స్వామి భక్తి కర్తవ్య పారాయణత ఈ సుందర కాండలో అడుగడుగునా మనకు బోధ పడతాయన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతి శ్రీహరి తీర్ధ స్వామి, అవధాని కోట రాజశేఖర్, శ్రీరామ తీర్ధ స్వామి, శ్రీ పురుషోత్తమ తీర్ధ స్వామి, ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావు, తదితరులు పలు విషయాలను భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీ నేతల పరామర్శ



**బిట్రగుంట సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కావలి నియోజకవర్గం ఎస్ సి సెల్ అధ్యక్షులు ఏ కళ్యాణ్ కుమార్ తల్లి ఎం ఏ గుణమ్మఆదివారం మృతి చెందడంతో ఆమె పార్థివ దేహానికి స్థానిక వైసీపీ నాయకులు నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ కన్వీనర్ ఎం. వీర రఘు, మేకల శ్రీనివాసులు, ఏ కె సుందర్ రాజు, గోపిశెట్టి వెంకయ్య, సూరపనేని శ్రీనివాసులు, సాగర్, మిట్ట పిచ్చయ్య పర్రి అంకులయ్య, మేకల సల్మాన్ రాజు, నాయబ్ రసూల్, దాసరి సురేష్,, గంగపట్ల పాపయ్య, గుత్తి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు, కావలి మాజీ శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కళ్యాణ్ కుమార్ ను ఫోన్ లో పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు .

## గ్రామ దేవతకు అభిషేక పూజలు



**విడవలూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** విడవలూరు గ్రామ దేవతగా వెలసి ఉన్న శ్రీ అంకమ్మ తల్లికి ఉదయం నుండి అభిషేకాలు, అర్చనలు వైభవంగా నిర్వహి ంచారు. శ్రీదేవి శరన్న రాత్రుల సందర్భంగా వివిధ రకాల అలంకరణ అమ్మవారికి అలం కరించడంతో సరస్వతీ రూపం లో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకుని వారి ముక్కులు తీర్చుకొనుటకు పొంగళ్ళు పొంగించి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా గుణపాటి వరదారెడ్డి, కల్పన దంపతులు వ్యవహ రించారు. ఆలయ అర్చకులు కొర్నాగిరి పాల్గొన్నారు.

## చండిదేవి అలంకారంలో శ్రీకామాక్షిదేవి
























**సంగం సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని శ్రీకామాక్షి సమేత సంగమేశ్వరస్వామి వారి సన్నిధిలో జరుగుతున్న శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా అమ్మవారు చండిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని సుగంధ పరిమళ పుష్పాలతో అలంకరించారు. ఉభయకర్తలుగా అన్నెం కిషోర్,పద్మజా వ్యవహారించారు. భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## మహాలక్ష్మీ అలంకారంలో ఆర్యవైశ్య మహాలక్ష్మమ్మ అమ్మవారు



**బుచ్చి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయి తీలోని కాశీపాళెంలో కొలువైవున్న శ్రీ ఆర్య వైశ్య మహాలక్ష్మమ్మ అమ్మవారి సన్నిధిలో జరుగుతున్న శరన్నవరాత్రి వేడుక లలో భాగంగా అమ్మవారు మహాలక్ష్మీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు .ఉభయకర్తలుగా కీర్తి శేషులు గాదంశెట్టి గురవయ్య శ్రేష్ఠి,వెంకటరత్నమ్మల జ్ఞాపకార్ధం వేమా మహేశ్వరరావు ,వెంకట రమాదేవి వ్యవహారించారు. పూలంగిసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీవాసవి భజన మండలి వారిచే కోలాట కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మాలను ఆలయ అద్యక్షులు బండారు వేణు గోపాల్ శ్రేష్ఠి,దేవస్దానం పాలక వర్గ సభ్యులు గౌరవ అద్యక్షులు సరాబు సీతయ్య, మొగళ్లూరి వెంకటశేషయ్య, తిరి వీధి రాధాకృష్ణయ్య, అద్యక్షులు బండారు వేణుగోపాల్,ఉపాధ్యాక్షులు గాదంశెట్టి శ్రీనివాసులు, చిన్ని వెంకట రమణయ్య (సివిఆర్) కార్యదర్శి సరాబు వెంకటనా గేశ్వరరావు, సహాయ కార్యదర్శులు కూరపాటి శశికుమార్,బల్లాని వెంకటరా మ య్య, కోశాధికారి అమర్తలూరు రాజా రమేష్, ఉపకోశాధికారి సరాబు నాగేంద్ర ప్రసాద్ ,కమీటి సభ్యులు కార్యక్ర మాలను పర్యవేక్షించారు.

## శ్రీమహాలక్ష్మీ అలంకారంలో జొన్నవాడ కామాక్షితాయి





**బుచ్చి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త** మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన జొన్నవాడలో జరుగు తున్న శరన్నవరాత్రి వేడుకలలో భాగంగా శ్రీమల్లికార్జున స్వామి,కామా క్షిదేవి సన్నిధిలో కామాక్షితాయి శ్రీమహాలక్ష్మీ అలంకారంలో భకులకు దర్శ నమిచ్చారు.ఉదయం పుణ్యాహవచనం,కలశపూజు,రాత్రి సామూహిక కుంకుమార్చన, మహానవావరణ పూజ నిర్వహించారు. శ్రీదేవిశరన్న వ రాత్రులు సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు,కోలాటనృత్య ప్రదర్శన, విద్యుత్ దీపాలంకరణ,భక్తులను ఆకట్టుకున్నాయి.భక్తుల సౌకర్యార్ధం దర్శనక్యూ లైన్లు,త్రాగునీరు,అన్నప్రసాద వితరణ,శానిటేషన్, ఉచిత వైద్యశిబిరం ఆలయ కార్యనిర్వ హణాధికారి ఆర్యభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆకట్టుకుంటున్న గరుడ వాహన ఉత్సవము



**కావలి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** కావలి బృందావనం హౌసింగ్ కాలనీ లో వెలసి ఉన్న అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగ ప్రత్యక్ష దైవ మైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు తిరుమల తిరుపతి దేవ స్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగే విధంగా ఎంతో ఘనంగా అంగరంగ వైభవంగా జరుగుతు న్నవి. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆదివారం ఉదయం మోహిని పల్లకి ఉత్స వము, సాయంత్రం లక్షి ్మకాసులమాల ఉత్స వము, రాత్రి గరుడ వాహన ఉత్స వ ములలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. స్వామి వారి ఊరేగింపు పురవీధుల్లో ఎంతో అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా ఆ ప్రాంతమంతా శ్రీవెంకటేశ్వర నామ స్వరంతో మారుమో గింది .భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. బృందావనం కాలనీ మహిళలు చేసిన కోలాట నృత్యం ఎంతగానో ఆకట్టుకోవడం జరిగింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా ఆలయ కమిటీ బాధ్యతలు అన్ని వసతులు కల్పించడం జరిగింది.

## ఘనంగా డాక్టర్ పోకల రవి జన్మదిన వేడుకలు



**నెల్లూరు, సెప్టెంబరు 28, ప్రభాతవార్త-విద్య:** డెల్టా హాస్పిటల్స్ అధినేత, ప్రముఖ వైద్య నిపుణులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పోకలరవి జన్మదిన వేడుకలకి ఆదివారం ఆయన అభిమానులు, పురప్రముఖుల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా జనసేన జిల్లా ప్రధాన కార్య దర్శి గునుకుల కిషోర్, నెల్లూరు ఎఎంసి డైరెక్టర్ గునుకల విజయలక్ష్మిలు ఆదివారం పోకల రవిని కలిసి పుష్పగుచ్చాలతో సత్కరిం చారు. అనంతరం భారీ కేకుని కట్ చూసి జన్మదినోత్స వ శుభాకాంక్షలని తెలిపారు. జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ఐటీ కోఆర్డినేటర్ నక్కల శివకృష్ణ,జనసేన సోషల్ మీడియా నాయకులు సురేంద్ర పిల్లేల, జనసేన నాయకులు బెల్లపు సుధామాదవ్, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, బాలు జన సైనికులు మౌనిష్, కేశవులు, వీరమహిళ ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి అలంకారంలో అమ్మవారు



**కోవూరు, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** కోవూరులోని రైల్వే రోడ్డులో వెలసి ఉన్న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారి శరన్నవరాత్రులు సాంప్రదాయబద్ధంగా సాగుతున్నాయి. ఆదివారం అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు అవధానం నందకిషోర్ స్వామి మాన్యాసపూరక రుద్రాభిషేకం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళా భక్తులచే ఆలయ ప్రాంగణంలో లలితా సహస్రనామ పారాయణం ఘంగా నిర్వహించారు. అమ్మవారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. అమ్మవారు ఆదివారం కన్యకా పరమేశ్వరి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి చీమకుర్తి రాధాకృష్ణయ్య, వసుమతి జ్ఞాపకార్థం కుమారుడు సతీష్, విద్యాదీప్తి దంపతులు వ్యవహరించారు. ఆలయ చైర్మన్ సీహెచ్ వెంక టేశ్వర్లు, సెక్రటరీ ఎస్. రమేష్‌బాబు, కోశాధికారి ఎం. రమేష్‌బాబు, వెంకట సుబ్బయ్య, ఉన్నారు.

## శ్రీ కాత్యాయని దేవి అలంకారంలో రాజరాజేశ్వరి



**కోవూరు, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** కోవూరులోని పాటూరు రోడ్డులో వెలసి ఉన్న శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో నవరాత్రి ఉత్స వాలు ఘ నంగా సాగుతున్నాయి. వారం ప్రాత:కాలమునే అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు గూడలి మనోహర్ శర్మ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, లలితా సహస్రనామ పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఆదివారం అమ్మవారు శ్రీ కాత్యా యని దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్ర మాలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా ఆలూరు ఇంది రమ్మ, కుమారుడు వంశీకృష్ణారెడ్డి, దీప్తి దంపతులు వ్యవహరించారు. ఈకార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు ఆలూరు శ్రీనివా సులురెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ స్వరూప్‌కుమార్ రెడ్డి, భక్తులు ఉన్నారు.

**- నేడు చండీ హోమం** ఆలయ ప్రాంగణంలో శనివారం సాయంత్రం మూడు గంటల నుంచి చండీ హోమం నిర్వహిస్తున్నట్లు దేవస్థాన ధర్మకర్తలు ఆలూరు అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## శ్రీ లక్ష్మీదేవి అలంకారంలో నాగవరపమ్మ





**కోవూరు, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** కోవూ రులో వెలసియున్న గ్రామదేవత నాగవర పమ్మ దేవస్థానంలో నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా ఆదివారం ప్రాత:కాలమునే ఆలయ ప్రధాన అర్చ కులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజల్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం అమ్మవారు శ్రీ లక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక బలిజ పాలెం లోని మహాలక్ష్మి దేవాలయం నుంచి ప్రత్యేక మంగళ వాయి ద్యాలు, కీలు గుర్రాలు, బాణా సంచా, నైవేద్యా లతో సాంప్రదాయబద్ధంగా కన్నుల పండుగగా ఊరేగింపు నిర్వహించారు. ఈ ఉత్స వాల్ని పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కోవూరు, పడుగుపాడు బలిజ సంఘం వారు వ్యవహరిం చా రు.పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున అన్నప్ర సాద వితరణ కార్యక్రమాన్ని ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్స వ నిర్వహణ కమిటీ అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒబ్బారెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, న్యాయవాది ప్రసాద్, భక్తులు ఉన్నారు.



## భారీ స్థాయిలో ఊరేగింపు

**కోవూరు, సెప్టెంబరు 25 ప్రభా తవార్త :** కోవూరులో వెలసియున్న గ్రామదేవత నాగవరపమ్మ దేవస్థా నంలో నవరాత్రి ఉత్స వాల్లో భా గంగా ఆదివారం ప్రాత:కాల మునే ఆలయ ప్రధాన అర్చకులు విశ్వ నాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను ఘనంగా నిర్వ హించా రు.దసరా ఉత్స వాల సంద ర్భంగా 5 రోజు ఆదివారం గ్రామ దేవత నాగవరపమ్మకు బలిజ సంఘంఆధ్వర్యంలో రాత్రి ఊరే గిం పుగా మేళతాళాలు, మంగళవా యి ద్యాలు , డప్పుల మోతతో ఊరే గింపు సాగింది. మరో ఊరేగింపు స్థానిక పెళ్లకూరు కాలనీ ప్రాంతం నుంచి దేవస్థానం వద్దకు చేరుకుంది. అనంతరం పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌడ నాయకులు బండ్ల సురేష్, బండ్ల నాగరాజు, ప్రభాకర్, శ్రీనివాసులు, రామాంజనేయులు, మల్లికార్జున, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని గౌడ సంఘం ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్స వ నిర్వహణ కమిటీ అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒబ్బారెడ్డి మల్లికార్జున్‌రెడ్డి, న్యాయవాది ప్రసాద్, భక్తులు ఉన్నారు.

## నాగవరపమ్మ దీవెనలతో ప్రజలందరూ చల్లగా ఉండాలి





**కోవూరు, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** కోవూరులోని గ్రామ దేవత నాగవరపమ్మకుదసరా ఉత్స వాల సందర్భంగా మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన అమ్మవారికి చీర, సారెలను తీసుకవచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ మర్యాదలతో స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవత నాగవరపమ్మ చల్లనిచూపు కోవూరు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నల్లపరెడ్డి గీతమ్మ, యువజన నాయకుడు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జునరెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అనూప్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, పార్టీ నాయకులు చెంచురెడ్డి, ఆదిపరెడ్డి, జగన్, శివకుమార్‌రెడ్డి, సాయిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## కావలి శివాలయంలో శ్రీ చండీస్వరి దేవి అలంకారం



కావలి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త: కావలి శివాలయంలోని శ్రీ దుర్గ భ్రమరాంబా సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము నందు శరన్నవరాత్రి ఉత్స వాల సందర్భంగా ఆదివారం శ్రీ చండీశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు శశిధర్ గురుకుల్ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు కనువిందు కలిగించారు. ఉదయం నుండి సాయంత్రంవరకు అభిషేకోత్స వములు, నవకలశార్చన,జపము,నవావర్ణార్చన,చండీ హోమము, ధాన్యా హోమము, బలిహరణ, దేవి ఆలయ ఉత్స వము తదితర కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.ఆలయ ఈవో అరవ రాధాకృష్ణ,ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కసవరాజు వెంకట కృష్ణ మోహన్‌లు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిం ది.అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

## శ్రీ కలుగోల శాంభవి దేవి ఆలయంలో శేష వాహన సేవ



కావలి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త: కావలి శ్రీ కలుగోళ శాంభవి దేవస్థానం నందు దసరా శరన్నవరాత్రి ఉత్స వాల సందర్భంగా ఆదివారం శ్రీ కలుగోల శాంభవి దేవి శేష వాహనంపై ఊరేగి భక్తులకు కనువిందు కలి గించింది. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు కనువిందు కలిగించారు. ప్రతి సంవత్సరం అమ్మవారిని ఆలయం చుట్టూ ట్రాక్టర్ ద్వారా ప్రదక్షిణలు చేయించడం జరిగేది. ఈ సంవత్సరం భక్తుల కోరిక మేరకు భక్తులు తాళ్లతో లాగుతూ అమ్మవారిని ప్రదక్షణలు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ అవకాశం కల్పించిన ఆలయ ఈవో అరవ రాధాకృష్ణ,ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కసవరాజు వెంకట కృష్ణ మోహన్ లకు భక్తులు, ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది.అమ్మవారిని దర్శించు కోవడానికి భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

## రుద్రాక్ష అలంకారంలో చాముండేశ్వరి దేవి



**కోవూరు, సెప్టెంబరు 28 ప్రభాతవార్త :** కోవూరులోని బుద్ధి వారి వీధిలో వెలసి ఉ న్న శ్రీ రామలింగ చాముండే శ్వరి మహాదేవి దేవస్థానంలో ఆదివారం దసరా ఉత్స వాల సందర్భంగా ఆలయాన్ని వి ద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు.ఈ సం దర్భంగా అమ్మవారు రుద్రాక్ష అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పడవల సునీల్‌కుమార్, ఒంటేరు దయా కర్, పస్నెం రవి, చింతం కార్తీక్‌లు వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు పట్టిపల్లి రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవాంగ సంక్షేమ అధ్యక్షు లు పిచ్చిక మధుసూదన్‌రావు, ప్రధాన కార్యదర్శి భువనగిరి మల్లికార్జునరావు, సభ్యులు, భక్తులు ఉన్నారు.

## మెడికవర్ హాస్పిటల్స్‌లో రూ.999లకే హార్ట్ స్క్రీనింగ్ పరీక్షలు




**నెల్లూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త -వైద్యం** వరల్డ్ హార్ట్ డేని పురష్క రించుకుని మెడికవర్ హాస్పిటల్ గుండె వైద్య నిపుణుల బృందం డాక్టర్ అమర్నాథ్ రెడ్డి, డాక్టర్ జయరామయ్య, డాక్టర్ మనోహర్‌రెడ్డి, డాక్టర్ బాలకృష్ణారెడ్డి, డాక్టర్ వరుణ్ చిల్డ్రన్స్ పార్కు నందు వాకర్స్, సీనియర్ సిటిజన్స్ యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ మాట్లాడుతూ గుండె జబ్బులు నేటి సమాజంలో వేగంగా పెరుగుతున్నాయి. క్రమం తప్పని వ్యాయామం, మందు అలవాట్లుకు దూరంగా ఉండుట, సమతుల ఆహారం, ఆరోగ్య పరీక్షలు ద్వారా గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ప్రజల్లో గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన పెంచడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అని పేర్కొన్నారు. మెడికవర్ ఆసుపత్రి తరుపున ప్రజలందరూ రూ.999 హార్ట్ స్క్రీనింగ్ ప్యాకేజీని వినియో గించుకొని గుండె సంబంధిత వ్యాధులను ముందుగానే గుర్తించి, వైద్యంతీసుకోవాలని ఈ గుండె స్క్రీనింగ్ సేవలను నెల్లూరు, ఒంగోలు, కడవ, తిరుపతి పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు సూచించారు. వరల్డ్ హార్ట్ డే దినోత్స వాన్ని పురష్కరించుకుని, మెడికవర్ హాస్పిటల్స్ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఒక ప్రత్యేక హెల్త్ చెకప్ ప్యాకేజీని అందిస్తోంది. ఈ ప్యాకేజీ ద్వారా ప్రజలు తమఆరోగ్యాన్ని తక్కువ ఖర్చుతో సమగ్రంగా గుండెనుపరీక్షించుకునే అవకాశం కల్పిస్తోంది. కేవలం రూ.999 చెల్లించి ఈ ప్యాకేజీనిపొందవచ్చు.ఈ ప్యాకేజీలో కిందపేర్కొన్న ముఖ్యమైన పరీక్షలు, కన్సల్టేషన్లు అందుబాటులో ఉంటాయి. **ర్యాండమ్ బ్లడ్ షుగర్ః లిపిడ్ ప్రొఫైల్ః** టోటల్ కొలెస్ట్రాల్, హెచ్‌డీఎల్ కొలెస్ట్రాల్, ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్, వీఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్, టోటల్ సీహెచ్‌ఓఎల్/ హెచ్‌డీఎల్ నిష్పత్తి, ట్రైగ్లిసరైడ్స్, ఈసీజీ, 2డీఏకో, టీఎంటీ, సీరం క్రియాటినిన్ ఉంటాయి. ఈ ప్యాకేజీ ఆఫర్ అక్టోబర్ 31 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. పూర్తి వివరాల కోసం 04068334455 నంబర్లకు సంప్రదించవచ్చని తెలియజేశారు.

## మహాలక్ష్మీ దేవి అలంకారంలో అమ్మవారు



**వింజమూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త** వింజమూరులోని ప్రసన్నరెడ్డి నగర్‌లో వేంచేసి ఉన్న హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్స వాలలో భాగంగా కొలువైన అన్నపూర్ణ దేవి అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆదివారం సూరం చిన్న వీరారెడ్డి రాజమ్మ కుమారుడు వెంకటేశ్వరరెడ్డి పద్మ దంపతులుకు మారుడు విష్ణువర్ధన్‌రెడ్డి ఉభయదాతలుగా వ్యవహారించారు. అమ్మవారు శ్రీ మహా లక్ష్మీ దేవి అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. దేశి శరన్నవరాత్రుల్లో భాగంగా ఆదివారం రోజు అమ్మవారికి ఉదయాన్నే పంచామృత అభిషేకాలు ప్రత్యేక పూజలు లలితా సహస్రనామార్చన కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే అమ్మవారికి పల్లకి సేవ తదితర కార్యక్ర మాలను జరిపించి శ్రీ మహాలక్ష్మీ దేవిగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. భక్తులు అమ్మవారిని కనులారా దర్శించి ఆమె సంపూర్ణ కృపకు పాత్రులు అయ్యారు.

## ధనలక్ష్మి అలంకారంలో కన్యకాపరమేశ్వరి అమ్మవారు



**నెల్లూరు, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త విద్య** శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా 7వ రోజు ఆదివారం శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు శ్రీ ధనలక్షి ్మ అలంకారంలో భక్తులకు దర్శనమి చ్చారు . అలాగే మూలవర్లకు ముత్యాల తామర పూలతో అలంకారం తదితర పూ జా కార్యక్రమాలు జరిగాయి . దేవస్థానం చైర్మన్ కోటగురుబ్రహ్మం దేవస్థానం కార్య నిర్వాహక అధ్యక్షులు శేగుషణ్ముఖరావుల పర్యవేక్షణలో అమ్మవారికి ప్రత్యేక పూజ లు, అభిషేకాలు జరిగాయి.సాయంత్రం వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో భా గంగా గురుకృప కళాక్షేత్రం వారిచే భరతనాట్యం కార్యక్రమాలు వైభవంగా నిర్వ హించారు. ఈ పూజ కార్యక్రమాలకు ఉభయ కర్తలుగా అనుమాల శెట్టి హరగో పాల్ ,శైలజా కుమారి, వారి కుటుంబ సభ్యులు పెసల నాగేశ్వరరావు , సుభాషిని వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన కార్యదర్శి నిచ్చెనమెట్ల చిరంజీవి, కోశాధికారి ఒమ్మిన జనార్ధన్‌రావు, ఉపాధ్యక్షులు వేముల ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ మునగా వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు ఎంపీ ఆంజనేయులు కమిటీ సభ్యులు రాజా హజరత్‌బాబు, వాయుగుండ్ల బ్రహ్మయ్య, కొల్లిపాకుల సురేష్‌బాబు, తన్నీరు కిషోర్‌కుమార్, పొడమాల రమేష్, దర్శి వెంకట జయప్రకాష్, చాటకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు .

## శ్రీ విష్ణాలయంలో సంతానలక్ష్మీ దేవి అలంకారం



కావలి, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త: కావలి విష్ణాలయం శ్రీ లక్ష్మీకాంత స్వామి ఆలయం నందు శ్రీ రాజ్యలక్ష్మీ అమ్మవార్ల శరన్నవరాత్రి ఉత్స వాల సందర్భంగా ఆదివారం శ్రీ సంతానలక్ష్మీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు నారాయణం రామాచార్యులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు కనువిందు కలిగించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రత్యేక అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, రాజ్యలక్ష్మీ దేవికి లలిత సహస్రనామార్చన తదితర కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.ఆలయ ఈవో అరవ రాధాకృష్ణ,ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కసవరాజు వెంకట కృష్ణ మోహన్ లు భక్తులకు అన్నిసౌకర్యాలు కల్పించడం జరిగింది. అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.